# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన</u>.** **తేదీ.<u>24.09.2025.</u>**

## <u>చైల్డ్ మానిటరింగ్ టాగ్ ద్వారా తప్పిపోయిన బాలుడిని అతి తక్కువ సమయంలో గుర్తించిన ఎన్.టి.ఆర్.జిల్లా యంత్రాంగం</u>

చిన్న పిల్లల కోసం ప్రత్యేకమైన చైల్డ్ మానిటరింగ్ టాగ్ ల ఏర్పాటు.

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇటువంటి పెద్ద కార్యక్రమాలలో భక్తుల రద్దీ నేపథ్యంలో చిన్నపిల్లలు తప్పిపోవడం వారిని వెతుకుంటూ వారి కుటుంబ సభ్యులు పడే ఇబ్బందులను తొలగించడానికి గత సంవత్సరం జిల్లా యంత్రాంగం వారు చిన్న పిల్లలు తప్పిపోకుండా చైల్డ్ ట్రాకింగ్ టాగ్ లను పిల్లలకు వేయించడం జరిగింది.

ఈ సంవత్సరం కూడా దసరా మహోత్సవాలలో భాగంగా సదరు టాగ్ లను చిన్న పిల్లలకు వేయడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ఈ రోజు అజిత్ సింగ్ నగర్ ఏరియాకు చెందిన ఒక బాలుడు వారి కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వచ్చిన సమయంలో క్యూలైన్ లలో వారికి చైల్డ్ మానిటరింగ్ టాగ్ లను వేయడం జరిగింది. క్యూ లైన్ లో వస్తున్న క్రమంలో పిల్లవాడు తప్పిపోయి తిరుగుతున్న క్రమంలో అక్కడ బందోబస్త్ విధులలో ఉన్న సిబ్బంది గుర్తించి కామాండ్ కంట్రోల్ కు తీసుకురావడం జరిగింది. అక్కడ బాబు చేతికి ఉన్న టాగ్ ను స్కాన్ చేసి బాబు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి క్షేమంగా బాబును అప్పగించడం జరిగింది.

తప్పిపొయిన బాబుని అతి తక్కువ సమయంలో క్షేమంగా అప్పగించిన జిల్లా యంత్రాంగానికి బాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసారు.